అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ 2 లో




# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

సోమవారం | 14 | అక్టోబర్ | 2026 | పేజీలు: 12








# ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకున్న తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్

పి.మీరాహుస్సేన్ ఖాన్

**జగన్మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తమిళనాడు సీఎం**
**వేదాశీర్వచనం**

**అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు అందజేసిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు**

**సంప్రదాయ వస్త్రధారణతో విచ్చేసి భక్తులకు చేతులెత్తి అభివాదం చేసిన ముఖ్యమంత్రి**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణతో ఆలయానికి చేరుకున్న ఆయన, క్యూలైన్లలో ఉన్న భక్తులకు చేతులెత్తి నమస్కరిస్తూ అభివాదం చేశారు. అనంతరం అంతరాలయంలో దుర్గా అమ్మవారిని దర్శించుకుని, విశేష పూజలు నిర్వహించారు. దర్శనానంతరం అనివేటి మండపంలో వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యదర్శి కె. కన్నబాబు, దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఆలయ పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ సంయుక్తంగా తమిళనాడు ముఖ్యమంత్రికి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు దివ్య చిత్రపటాన్ని అందజేశారు.

4 -విజయవాడ, మనంబ్యూరోచీఫ్















2

## ఇంద్రకీలాద్రిపై భక్తి కళావైభవం

హరికథ, భక్తిరంజని, నత్య ప్రదర్శనలతో శరన్నవరాత్రి ఉత్సవాలకు సాంస్క తిక శోభ



8

## నాటి డీపీఓ .. నేటి జెడ్పీ సీఈఓ

స్థానిక పోరులో డాక్టర్ అరుణ అరుదైన రికార్డు!
ఆనాడు కలెక్టర్ ఇంతియాజ్ సమక్షంలో..
నేడు కలెక్టర్ డి.కె. బాలాజీ తో కలిసి రిజర్వేషన్ల సమరం!
హోదా మారినా.. నిబద్ధత మారని జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి అరుణ విజయ ప్రస్థానం



## ప్రజల అభిమానానికి కృతజ్ఞతలు

9

తెలుగులో ప్రసంగం ప్రారంభించిన తమిళనాడు సీఎం విజయ్
విజయవాడ ఉత్సవ్ 2.0కు ప్రత్యేక ఆకర్షణగా ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్
2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం ఖాయం: సీఎం చంద్రబాబు
దక్షిణాది రాష్ట్రాల మధ్య భాష వేరైనా సంస్కృతి, సంప్రదాయాలు ఒక్కటే: ఎంపీ కేశినేని శివనాథ్

## మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లలో గిరిజనులకు అన్యాయం



- ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు వడిత్య శంకర్ నాయక్

జగ్గయ్యపేట అక్టోబర్ 13 మనం న్యూస్: మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ ఆరోపించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో గిరిజనులకు న్యాయంగా దక్కాల్సిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జగ్గయ్యపేటలో గిరిజన సంఘాల నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జగ్గయ్యపేటలో మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల అంశంపై గిరిజన సంఘాల నాయకులు గళమెత్తారు. ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గిరిజనులకు రిజర్వేషన్ల కేటాయింపుల్లో అన్యాయం జరిగిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మొత్తం 106 మున్సిపాలిటీలకు చైర్మన్ పదవులు ఉండగా, గిరిజనులకు ఆరు శాతం రిజర్వేషన్ల ప్రకారం ఏడు స్థానాలు కేటాయించాల్సి ఉందని వారు పేర్కొన్నారు. అయితే కేవలం మూడు స్థానాలే కేటాయించారని ఆరోపించారు. ఈ కేటాయింపులు గిరిజనుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం గిరిజనులకు ఆరు శాతం రిజర్వేషన్ల మేరకు పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు, ఆదివాసుల హక్కుల సాధన కోసం గిరిజన సంక్షేమ సమైక్య పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ అంశంపై స్పందించి న్యాయం చేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. తమ హక్కులను కల్పించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజనుల సత్తా చూపిస్తామని వడిత్య శంకర్ నాయక్, గిరిజన సంఘాల నాయకులు స్పష్టం చేశారు.

## జగ్గయ్యపేట మున్సిపాలిటీలో వార్డుల రిజర్వేషన్ల ఖరారు



- 50% రిజర్వేషన్ల అమలు

జగ్గయ్యపేట అక్టోబర్ 13 మనంన్యూస్: జగ్గయ్యపేట మున్సిపాలిటీలో వార్డులో రిజర్వేషన్లు ఖరారు చేస్తూ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్ష తన జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో 36 వార్డులకు గాను ఎస్సీలకు 5, ఎస్టీలకు 2 ,11 బిసి, 18 ఓసి లకు వార్డులను కేటాయిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఎస్టి జనరల్ ఒకటవ వార్డ్, 29వ వార్డు ఎస్టి మహిళ, కేటాయించారు. ఎస్సీ జనరల్ 10 22 35 వార్డులు, ఎస్సీ ఉమెన్ 30 ,31 వార్డులు, బిసి జనరల్ 14 ,17, 19, 20 ,21 ,25 వార్డులను, బీసీ మహిళ లకు 15 18 23 27 28 వార్డులను కేటాయించారు. ఓసి జనరల్ 2, 5 ,8 ,9 ,11, 12 ,13 ,34 వార్డులను, ఓసి ఉమెన్ 3 ,4 ,6 ,7 ,16, 24, 26 ,32 ,33 ,36 వార్డులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం 36 వార్డులలో రెండు ఎస్టీలకు, ఐదు ఎస్సీలకు, 11 బిసి, 18 ఓసిలకు వార్డులను కేటాయించినట్లు ప్రకటించారు. వార్డుల రిజర్వేషన్లలో యాభై శాతం మహిళలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ మున్సిపల్ చరిత్రలో ఎస్టీలకు రెండు స్థానాలు కేటాయించారని తెలిపారు.

### కౌన్సిల్లో సరదా సంభాషణ...

వార్డుల రిజర్వేషన్ల సందర్భంగా గత వార్డుల్లో పోటీ చేసిన కౌన్సిలర్లు తమ అవార్డులు కొన్ని రిజర్వేషన్లు మారడం, అలానే వార్డుల పెంపుతో తమ వార్డు నెంబర్లు మారటం తో ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే సరదా సంభాషణ కౌన్సిలర్ల మధ్య సాగింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీ జున్నీసా, కౌన్సిల్ సభ్యులు కన్నెబోయిన రామలక్ష్మి, కొలగాని రాము, వట్టెం మనోహర్,గొట్టే నాగరాజు, నకరికంటి వెంకట్ ,పేరంసైదేశ్వర రావు, గీతా రాణి తదితర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన విలేజ్ క్లినిక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కంచికచర్ల అక్టోబర్ 13(మనం న్యూస్): గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నారని నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. కంచికచర్ల మండల పరిధిలోని మూడు విలేజ్ నూతన క్లినిక్స్ ను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ 42 లక్షల రూపాయల నిధులతో అంబేద్కర్ కాలనీలో నిర్మించిన నూతన విలేజ్ క్లినిక్, 15వ ఆర్థిక సంఘనిధులు తో కునికిన పాడు, 36 లక్షలు కేసర 36 లక్షల రూపాయలతో నూతన విలేజ్ క్లినిక్లను చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగానందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ క్లినిక్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు పీహెచ్సీకి వెళ్లకుండా ఈ క్లినిక్లనొద్దే వైద్య సేవలు ప్రతి ఒక్కరు ఉచితంగా పొందవచ్చు ను అనీ అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ క్లినిక్లను సద్వినియోగపరుచు కోవాలని ఆమె ప్రజలకు తెలియజేయడం జరిగినది. అనంతరం పలువురు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యను శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కంచికచర్ల మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పి ఆర్ ఏ ఈ రవికుమార్ గుర్రం రామకృష్ణ సొసైటీ అధ్యక్షులు గుత్తరత్నం క్లస్టర్ ఇంచార్జి తాడసనేని లక్ష్మణరావు విజయవాడ పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేమా వెంకట్రావు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్ఎండి అలీ పాషా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ నన్నపనేని బాబుమండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శేషం కనకరత్నం తెలుగు యువత అధ్యక్షులు గుదే నరేష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు రొంపిచర్ల శ్యాము టౌన్ ప్రధాన కార్యదర్శి మేడిద శ్రీనివాసరావు అనుమల వాసుభూత్ ఇంచార్జ్ వాసుబర్రె శంకర్రావు బర్రె షబ్బీర్ పరిటాల రాము సైదులు ఓర్సురాజేష్ కొండూరు శరత్ కేబుల్ ప్రసాద్ కీసరపార్టీ అధ్యక్షులు ముక్క పాటి వేణుబూత్ ఇంచార్జిఅజీజ్ అధ్యక్షులు మొక్కపాటి నరసింహారావు కుక్కల శ్రీను రోశయ్య నగరికంటి ఏసోబు వెల్పుల వెంకట్రావు రవీంద్ర ఎర్ర గొర్ల రామాంజనేయులు బూత్ ఇంచార్జిఅజీజ్ పఠాన్ బాజీ ఖాన్ చంద్రకళ దియాల జోజి మేరీ పలువురు వైద్యులు అధికారులు ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.



## జడ్పీ చైర్మన్ రేసులో వంటేరు వేణుగోపాల్ రెడ్డి

- వేమిరెడ్డి దంపతుల ఆశీస్సులతో దాదాపు పేరు ఖరారు




నెల్లూరు, అక్టోబర్ 13 (మనం న్యూస్): నెల్లూరు జడ్పీ చైర్మన్ రేసులో మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ సీనియర్ నాయకులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి పేరు బలంగా వినిపిస్తుంది. చదువుకున్న వ్యక్తి పదిమందికి సహాయ సహకారాలు అందించే మంచి మనసు..తన తండ్రి పేరు మీద ఉండే చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లెక్కలేనన్ని సేవా కార్యక్రమాలు చేసే సేవా దృక్పథం ఉన్న ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి పేరు దాదాపు ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతుంది. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు అండగా రెండుసార్లు ఎంపీగా పోటీ చేసి ఓటమి చెందారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విజయంలో తీవ్రంగా కృషి చేసిన వంటేరు వైపే తెలుగుదేశం పార్టీ అధిష్టానం మొగ్గు చూపినట్లు తెలుస్తుంది. ఇక నెల్లూరు జిల్లా జడ్పీ చైర్మన్ జనరల్ కావడంతో వంటేరు పేరు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. వేమిరెడ్డి ఫ్యామిలీకి అత్యంత సన్నిహితుడుగా రాజకీయాలలో కొనసాగుతున్న వంటేరు వేణుగోపాల్ రెడ్డి అయితే జడ్పీ చైర్మన్ కు సరైన గుర్తింపు తీసుకొస్తాడని ప్రతి నోటా వినిపిస్తుంది. పైగా కావలి ఎమ్మెల్యే ,ఉదయగిరి ఎమ్మెల్యే,కోవూరు ఎమ్మెల్యే ఆశీస్సులు కూడా మెండుగా ఉండడంతో ఇక వంటేరు పేరు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. కావలి ఎమ్మెల్యేగా ఎనలేని అభివృద్ధి చేసి కావలి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వంటేరు వేణుగోపాల్ రెడ్డి సొంత నిధులతో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పార్కులు,ప్రజలకు తాగునీరు,రైతులకు పంట కాలవలు ఇంకా రకరకాల అభివృద్ధి కార్యక్రమాలతో జిల్లా ప్రజలలో ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న వ్యక్తి వేణుగోపాల్ రెడ్డి మరి అలాంటి వ్యక్తికి టిడిపి అధిష్టానం ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పోస్టులలో ఏ ఒక్కటి ఇవ్వకపోవడం ఆయనను అభిమానించే కార్యకర్తలకు అభిమానులకు తీవ్ర ఆవేదన కలిగిస్తుంది. ఎట్టకేలకు ఎంతో గౌరవప్రదమైన జడ్పీ చైర్మన్ పీఠం వంటేరుకు ఖరారు చేస్తున్నట్లు పక్కా సమాచారం.ప్రతి ఒక్కరితో కలిసిపోతూ అందరినీ కలుపుకుపోతూ సేవ చేయటమే తన ఆశయం అన్నట్లు ముందుకు సాగే వంటేరు వేణుగోపాల్ రెడ్డి పేరును వేమిరెడ్డి దంపతులు,కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలతో పాటు మిగతా ఎమ్మెల్యేలు కూడా ఆమోదించినట్లు తెలుస్తుంది. దీంతో మరో వారం రోజుల్లో వంటేరు వేణుగోపాల్ రెడ్డి పేరు టిడిపి అధిష్టానం ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి.దీంతో జిల్లాలో వంటేరు వేణుగోపాల్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంచి వ్యక్తికి మంచి పదవి వస్తుందని ప్రతి నోటా వినిపిస్తుంది.ఏది ఏమైనా ఎమ్మెల్యేగా,ఆర్టీసీ జోనల్ చైర్మన్గా ఎనలేని సేవ చేసిన వంటేరు వేణుగోపాల్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం మరొకసారి ప్రజలకు దగ్గరయ్యే విధంగా జడ్పీ చైర్మన్ టికెట్ ఇచ్చే అవకాశాలు కచ్చితంగా కనిపిస్తున్నాయి.

## బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

- జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశం



నెల్లూరు, అక్టోబర్ 13 (మనం న్యూస్):బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ అధ్యక్షతన బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ (డీఎల్సీ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో (హెచ్సీఎఫ్లు) బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలపకుండా, వ్యర్థాలు ఉత్పత్తి అయిన ప్రదేశంలోనే నిర్దేశిత రంగుల కోడ్కు అనుగుణమైన సంచులు, కంటైనర్లలో వేర్వేరుగా సేకరించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాలను సురక్షితంగా నిర్వహించడం, తగిన విధంగా నిల్వ చేయడం, అధీకృత కామన్ బయోమెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ (సీబీడబ్ల్యూటీఎఫ్)కి సకాలంలో అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నుంచి బయోమెడికల్ వ్యర్థాలను క్రమం తప్పకుండా సేకరించడం, నిబంధనలకు అనుగుణంగా సురక్షితంగా రవాణా చేయడం, శుద్ధి చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో తుది నిర్వహణ చేపట్టడం వంటి బాధ్యతలను సంబంధిత అధీకృత సంస్థ సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రక్రియలో సంబంధిత సిబ్బందికి తగిన అవగాహన కల్పించడం, రికార్డులను సక్రమంగా నిర్వహించడం, నిరంతర పర్యవేక్షణ చేపట్టడం అత్యంత ముఖ్యమన్నారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన

# కనకదుర్గమ్మ



**విజయవాడ, ఇంద్రకీలాద్రి, అక్టోబర్, 13 ( మనం న్యూస్ )** అన్నం పరబ్రహ్మం.. ఆకలి తీర్చడమే మహోన్నత సేవ... దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూర్ణాదేవి అలంకారం అన్నదాన ప్రాముఖ్యతను, సమస్త జీవుల పట్ల అమ్మవారి కరుణను చాటిచెబుతుంది.₹ హిందూ సంప్రదాయంలో అన్నపూర్ణాదేవిని అన్నానికి అధిదేవతగా, సమస్త జీవులకు ఆహారాన్ని ప్రసాదించే తల్లిగా ఆరాధిస్తారు. ఆకలి తీర్చడం కేవలం శారీరక అవసరాన్ని తీర్చడమే కాకుండా, మానవత్వాన్ని చాటే పవిత్రమైన సేవగా భావిస్తారు. అన్నం జీవనాధారం కాగా, అన్నదానం అన్ని దానాల్లో విశిష్టమైనదిగా పురాణాలు, ధార్మిక సంప్రదాయాలు ప్రస్తావిస్తాయి. అన్నపూర్ణా దేవి ఆరాధన ప్రతి ఒక్కరికీ ఆహారం అందాలనే సందేశాన్ని అందిస్తుంది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, నిరుపేదలకు తోడ్పడటం, ఆహారాన్ని వృథా చేయకుండా గౌరవించడం వంటి మంచి అలవాట్లను ఈ అలంకారం గుర్తుచేస్తుంది.₹ ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు అన్నపూర్ణాదేవి కరుణాకటాక్షాలతో సకల శుభాలు కలగాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ప్రార్థిస్తారు. దేవస్థానం నిర్వహించే నిత్యాన్నదానం వంటి సేవలు కూడా అన్నదాన మహిమను చాటుతూ భక్తులకు సేవాభావాన్ని ప్రేరేపిస్తున్నాయి. అమ్మవారి అలంకార దర్శనం భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, ఆకలితో ఉన్నవారికి అండగా నిలవాలనే మానవతా సందేశాన్ని అందిస్తుంది

# ఇంద్రకీలాద్రిపై...

# భక్తి కళావైభవం






### హరికథ, భక్తిరంజని, నత్య ప్రదర్శనలతో శరన్నవరాత్రి ఉత్సవాలకు సాంస్కృతిక శోభ

**విజయవాడ,అక్టోబర్,13,(మనం న్యూస్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి భావాన్ని, సంప్రదాయ కళల వైభవాన్ని చాటిచెప్పాయి. భక్తి సంగీతం, హరికథ, భక్తిరంజని, నత్య ప్రదర్శనలతో ఉత్సవ వేదిక ఆధ్యాత్మిక కళా సౌరభాన్ని వెదజల్లింది. ఉదయం వి. వెంకటరమణ తాళ భజనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఎం. ఆనందలక్ష్మి, ఎల్. ఉమాశాంతి భక్తిరంజని కార్యక్రమాలు నిర్వహించగా, బి. వెంకట పద్మనాభశర్మ హరికథ ద్వారా ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. అనంతరం వి. శహితి, జి. లక్ష్మీశ్రీ తదితరులు భక్తిరంజని, నత్య ప్రదర్శనలతో అలరించారు.మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వి. శ్రీ తాన్వి, కె. సిరీష లత, భార్గవి నందన్, శ్రీ ఆర్య, ఎం. భవన, వసంత దుర్గ, ఎం. అవంతి తదితర కళాకారులు నత్య ప్రదర్శనలు అందించారు. సాయంత్రం అనంతరం బి. వెంకట రామ శర్మ, ఎం. అనుషా నాయుడు, ఎం. నాగ మనోజ్ఞ, కె. పవిత్ర, పి. అక్షయ, వి. దివ్యశ్రీ, పి. తన్మయి, పి. బిందువినీల, డి. శ్రీలాస్య తదితరుల నత్య ప్రదర్శనలు కార్యక్రమాలకు మరింత కళాత్మక శోభను చేకూర్చాయి.భక్తి సంగీతం మనసును భగవంతుని వైపు మళ్లిస్తే, హరికథ ధర్మమార్గాన్ని బోధిస్తుంది. నత్యకళ భావవ్యక్తీకరణ ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాల సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. ఈ కళారూపాల సమ్మేళనం శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆధ్యాత్మిక పరిమళాన్ని అద్దింది.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు సంప్రదాయ కళలను ఆస్వాదించే అవకాశం కల్పిస్తున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారుల ప్రతిభకు వేదికగా నిలుస్తున్నాయి.





# 2 వేల మందికి అన్నదానం

- **అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సత్యనారాయణ, వెంకట్రావు**





**తాడేపల్లి, అక్టోబర్ 13, మనం న్యూస్:** దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగాతాడేపల్లి ఎన్ టి ఆర్ కట్ట వద్ద శ్రీ కనక దుర్గా అమ్మవారి ఆలయం వద్ద దేవస్థానం కమిటీ సభ్యులు బండి సాంబిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం 2 వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఆలయ కమిటీ సభ్యులు బండి సాంబిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తూ పూజలు అందుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు చిన్ని, వెంకటరెడ్డి, టీడీపీ అద్దంకి మురళి,జి.నాగేశ్వర రావు,టి.భాస్కర్,వినుకొండ నవీన్,రావుల శిరీష రెడ్డి,లావణ్య, పుష్పంజలి, షేక్ అమీర్, చింకా శ్రీను, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధానాలపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా




**వికయవాడ,అక్టోబర్,13,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు పరిధిలో నిర్వహించనున్న 2026 రెండో సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలపై మేయర్, వార్డు సభ్యుల రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్ఓలు)కు మంగళవారం మధ్యాహ్నం గవర్నర్పేటలో గల ఐవీ పాలస్ లో నగరపాలక సంస్థ ఎలక్షన్స నోడల్ ఆఫీసర్ మరియు అదనపు కమిషనర్ ఏ రవీంద్రరావు, ఎలక్షన్స్ ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ మరియు వేరేటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి హరీష్ ఆధ్వర్యం లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేయర్ రిటర్నింగ్ ఆఫీసర్ మరియు హౌసింగ్ పి డి రజిని కుమారి, ఎ ఆర్ ఓ మరియు వెస్ట్ డి టీ ఇస్మాయిల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నామినేషన్ల స్వీకరణ, ఎన్నికలకు సంబంధించిన నివేదికల తయారీ, పోలింగ్ ప్రక్రియతో పాటు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, విధివిధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో మేయర్ ఎన్నికకు సంబంధించిన రిటర్నింగ్ అధికారి, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నిర్దేశిత సమయానికి శిక్షణా కార్యక్రమానికి హాజరుకావాలని ఎన్నికల అదుకారులు సూచించారు. అధికారులు ఖ్ర హ్యాండ్బుక్ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, మార్గదర్శకాలను పూర్తిగా తెలుసుకోవాలని ఆదేశించారు. అధికారులందరూ నిర్ణీత సమయానికి శిక్షణా వేదికకు చేరుకోవాలని, ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు సన్నద్ధతతో ఉండాలని సూచించారు.

# తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌కు ఘన స్వాగతం.. వీడ్కోలు

- **విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ**
- **తిరుగు ప్రయాణంలో వీడ్కోలు పలికిన కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**



**గన్నవరం అక్టోబరు 13,(మనం న్యూస్):** తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ మంగళవారం చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, విమానాశ్రయ డైరెక్టర్ కె. లక్ష్మీకాంతరెడ్డితో పాటు పలువురు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న తమిళనాడు ముఖ్యమంత్రి తిరిగి మంగళవారం రాత్రి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు తదితర అధికారులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.



# ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకున్న తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్

**జగన్మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తమిళనాడు సీఎం వేదాశీర్వచనం**

**అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు అందజేసిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు**

**సంప్రదాయ వస్త్రధారణతో విచ్చేసి భక్తులకు చేతులెత్తి అభివాదం చేసిన ముఖ్యమంత్రి**





(విజయవాడ,మనం బ్యూరో చీఫ్): ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి విజయ్ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి చిత్రపటాన్ని ముఖ్యమంత్రి విజయ్‌కు అందజేశారు. ఇటీవల విజయవాడలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0కు హాజరు కావాల్సిందిగా తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ఎంపీ కేశినేని చిన్ని ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో విజయ్ ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.







# నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణంలో ముందడుగు..

**రూ.134 కోట్లతో టెండర్ ప్రక్రియ ప్రారంభం.**

**నెల్లూరు: అక్టోబర్ 23 (మనం న్యూస్):** నెల్లూరు జిల్లా కేంద్రంలో 100 పడకల ఈఎస్ఐ (ఉఖిఐ) ఆస్పత్రి నిర్మాణ ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రూ.134 కోట్ల టెండర్ విలువతో ఈఎస్ఐ కార్పొరేషన్ (ఉఖిఐఇ) టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రెండేళ్ల పాటు సాగిస్తున్న కృషి, వరుస విజ్ఞప్తుల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. భారత ప్రభుత్వ ఈ-ప్రొక్యూర్మెంట్ పోర్టల్లో 2026 అక్టోబర్ 12న టెండర్ నోటిఫికేషన్ విడుదలైంది.

### అసంఘటిత రంగ కార్మికులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

నెల్లూరులో 100 పడకల ఉఖిఐ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలోని వేలాది మంది అసంఘటిత రంగ కార్మికులకు, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో ఈ ఆస్పత్రి కీలకంగా నిలవనుంది. కార్మికుల ఆరోగ్య భద్రతకు మేలు చేకూర్చే ఈ ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిరంతరం ప్రయత్నిస్తున్నారు.

### 2024 నుంచే ఎంపీ వరుస ప్రయత్నాలు

నెల్లూరులో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 2024 ఆగస్టులోనే నెల్లూరు జిల్లా కలెక్టర్ గారికి లేఖ రాశారు. అనంతరం 2024 నవంబర్ 25న కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయని కలిసి ఆస్పత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ తర్వాత కూడా ఈ అంశాన్ని నిరంతరం అనుసరిస్తూ 2025 జూలై 23న మరోసారి కేంద్ర కార్మిక శాఖ మంత్రికి లేఖ రాశారు. స్థానిక కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో వివిధ స్థాయిల్లో ఎంపీ చేసిన ఈ ప్రయత్నాలు ప్రాజెక్టు ముందుకు సాగడంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### కేంద్ర మంత్రికి వినతిపత్రం.. టెండర్ ప్రక్రియలో ముందడుగు

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 2026 ఆగస్టు 3న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి న్యూఢిల్లీలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయని త్వరగా టెండర్లు పిలవాలని కోరారు. నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రికి అనువైన స్థలంతో పాటు, సిబ్బంది క్వార్టర్ల కోసం ఒక ఎకరం స్థలాన్ని ఇప్పటికే కేటాయించినట్లు ఎంపీ గారు వివరించారు. సంబంధిత అధికారుల బృందం స్థలాలను పరిశీలించి అనుకూలంగా ఉన్నట్లు ధ్రువీకరించిందని తెలిపారు. ఈ ప్రాంతంలోని వేలాది మంది కార్మికులకు, వారి కుటుంబాలకు



నాణ్యమైన వైద్య సేవలు అందాలంటే టెండర్ల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఎంపీ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి టెండర్లు పిలవాలని ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్ట్ కోసం ఈఎస్ఐ కార్పొరేషన్ టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

### నవంబర్ 3 వరకు బిడ్ల దాఖలుకు గడువు

ఈఎస్ఐసీ విడుదల చేసిన టెండర్ నోటిఫికేషన్ ప్రకారం, 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించిన టెండర్లను ఆహ్వానించారు. ఈ టెండర్ విలువ రూ.134 కోట్లుగా ఉంది. బిడ్లు దాఖలు చేయడానికి 2026 నవంబర్ 3వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు గడువు ఉంది. దాఖలైన బిడ్లను నవంబర్ 4వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తెరవనున్నారు. నెల్లూరు ఈఎస్ఐ ఆస్పత్రి ప్రాజెక్టు ముందుకు సాగేందుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కోవూరు విద్యార్థి మహీధర్ రెడ్డి గేమ్స్‌లో ప్రతిభ

**కోవూరు: అక్టోబర్ 13 (మనం న్యూస్):** కోవూరు టీఎన్సీ హైస్కూల్ విద్యార్థి చప్పిడి మహిధర్ రెడ్డి అండర్-14 ఎస్జీఎఫ్ స్కూల్ గేమ్స్లో అద్భుతమైన ప్రతిభను కనబరిచాడు. ఐదుగురు సభ్యులు గల టీమ్ ఈవెంట్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించగా, ఇండివిడ్యువల్స్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఐదుగురిలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని గెలుచుకున్నాడు. ఈ అద్భుత ప్రదర్శనతో మహిధర్ రెడ్డి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. మహిధర్ రెడ్డి విజయంపై తల్లిదండ్రులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. జాతీయ జట్టులో కూడా అద్భుతమైన



ప్రదర్శన చూపి నెల్లూరు జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. మహిళల రెడ్డి చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిపక్షపటం పట్ల కోవూరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ముందు ముందు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతి ఒక్కరూ ఆశీర్వదిస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయం సేద్య పద్ధతులపై పుస్తకాన్ని విడుదల చేసిన కలెక్టర్



**గుంటూరు, అక్టోబర్ 13 : (మనం న్యూస్ ప్రతినిధి)** ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలను రక్షించుకునే విధానంపై ప్రకృతి వ్యవసాయ విభాగం రూపొందించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో విడ ఎదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉందని ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనిపై పుస్తకం రూపొందించడం జరిగిందని,దీన్ని రైతులకు చేరవేయాలని అన్నారు. రైతులు పంటల సంరక్షణ చేసుకునే విధానం తద్వారా ఆర్థికంగా నష్టపోకుండా చూడాలన్నారు.ప్రకృతి సేద్యం విధానంలో పంటల పరిరక్షణ చేసే అవకాశాలను విపులంగా వివరించాలని చెప్పారు. ప్రకృతి సేద్యం విధానంలో పంటల పరిరక్షణకు రైతులు అందరూ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి,జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి, ప్రకృతి వ్యవసాయం డి.పి.ఎం రాజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు నగరంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురి ముఠా అరెస్ట్

**రూ.20 లక్షల విలువైన 21 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**గుంటూరు అక్టోబర్ :13 (మనం న్యూస్ ప్రతినిధి)** గుంటూరు నగరంతో పాటు పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడిన ముఠా పట్టివేత.- ప్రత్యేక బృందం ద్వారా వాహనాలు గుర్తింపు స్వాధీనం. - 20 సుజుకి యాక్సెస్ స్కూటీలు, ఒక సీడీ డీలక్స్ మోటార్ సైకిల్ స్వాధీనం. ప్రత్యేక బృందం ఏర్పాటు - వాహనాలు స్వాధీనం గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుంటూరు ఈస్ట్ డీఎస్పీ టి. సీతారాం పర్యవేక్షణలో, లాలాపేట సీఐ శివప్రసాద్,ఆధ్వర్యంలో వరుసగా జరుగుతున్న దొంగతనాల వాహనాలు గురించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, వాహనాలు తనిఖీ చేయుచుండగా, మార్కెట్ సెంటర్లో దొరికిన ఇద్దరు నిందితులను వారి ద్వారా రాబడిన సమాచారం ద్వారా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో గుంటూరు నగరంలో వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను లాలాపేట పోలీసులు అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుంచి సుమారు రూ.20 లక్షల విలువైన 21 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.నిందితుల వివరాలు.



1. షేక్ కరిముల్లా డిప్పుల్ (25), కార్పెంటర్, నల్లచెరువు 20/2వ లైన్, గుంటూరు.
2. షేక్ మదార్ వలి సోహెల్ కడ్డి (21), ఏసీ మెకానిక్, నల్లచెరువు, గుంటూరు.
3. షేక్ జాఫర్ సాదిక్ (24), వాటర్ ప్లాంట్ వర్కర్, నల్లచెరువు 23/2వ లైన్, గుంటూరు.
4. షేక్ మస్తాన్ వలి (21), మటన్ షాప్ వర్కర్, సంపత్ నగర్ 2వ లైన్, గుంటూరు.
5. ఇఐఇఔ - మైనర్ బాలుడు (17), ప్లంబర్, నల్లచెరువు, గుంటూరు.

**నేర విధానం.**

నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ముఠాగా ఏర్పడి, కాలనీలు,మార్కెట్లు,రద్దీ ప్రాంతాల్లో ఇళ్ల ఎదుట పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకునేవారు. ముఖ్యంగా సుజుకి యాక్సెస్ స్కూటీల హ్యాండిల్ లాక్ను ధ్వంసం చేసి, బ్యాటరీ వద్ద ఉండే వైర్లకు పిన్నీసుతో డైరెక్ట్ కనెక్షన్ ఇచ్చి వాహనాలను స్టార్ట్ చేసి దొంగిలించేవారు. అనంతరం వాటిని రహస్య ప్రదేశాల్లో దాచిపెట్టి, ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు ప్రయత్నించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

**నిందితులు పట్టుబడిన తీరు**

12.10.2026న సాయంత్రం మార్కెట్ సెంటర్ సమీపంలోని పల్నాడు బస్ స్టాప్ వద్ద లాలాపేట ఎస్ఐ సి.హెచ్. ప్రవీణ, సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా,రెండు ద్విచక్ర వాహనాలపై వస్తున్న ఐదుగురు అనుమానితులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు.అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితులు లాలాపేట, పాత గుంటూరు, నల్లపాడు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్ల పరిధితో పాటు పల్నాడు జిల్లా సత్తెనపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. వారి సమాచారం మేరకు దాచిపెట్టిన వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న మొత్తం 21 వాహనాల్లో 20 సుజుకి యాక్సెస్ స్కూటీలు,ఒక సీడీ డీలక్స్ మోటార్ సైకిల్ ఉన్నాయి.తదుపరి చర్యలు.నిందితుల్లో నలుగురిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. మైనర్ బాలుడిని జువైనైల్ జస్టిస్ బోర్డు, ఎదుట హాజరుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి ఐదుగురు నిందితులను పట్టుకుని,21 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న ఎస్ఐ సి.హెచ్. ప్రవీణ,హెచ్సీ ఎం. కల్యాణ్,పీసీలు పి. కిరణ్ కుమార్,పి.శంకర్,ఆర్. ఆంజనేయులు,ఎం. మల్లికార్జునరావులను ఉన్నతాధికారులు అభినందించారు.



# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మాదల చైతన్య దంపతులు

**గుంటూరు అక్టోబర్ :13 (మనం న్యూస్ ప్రతినిధి** )తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జన చైతన్య గ్రూప్ అధినేత, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాదల చైతన్య మరియు అయన సతీమణి మాదల మీనారత్న.



# నగరంలోని విభిన్న ప్రతిభావంతుల వసతి గృహాన్ని సందర్శించి వంట పరికరాన్ని అందించిన మాదల చైతన్య దంపతులు



**గుంటూరు అక్టోబర్ :13 (మనం న్యూస్ ప్రతినిధి)** బృందావన్ గార్డెన్స్ నాలుగో లైన్ లోని విభిన్న ప్రతిభావంతుల వసతి గృహం విద్యార్థులు ఈనెల 6వ తేదీన జన చైతన్య గ్రూప్ అధినేత, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాదల చైతన్యను ఆయన కార్యాలయంలో కలిసి వసతి గృహంలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు,రైస్ కుక్కర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మాదల చైతన్య వెంటనే వసతి గృహంలో 16 సీలింగ్ ఫ్యాన్లు 20 ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం మాదల చైతన్య మరియు ఆయన సతీమణి మాదల మీనా రత్న వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, రెండు కేజీల రైస్ కుక్కర్, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వసతి గృహ విద్యార్థులు మాదల దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 48 వ డివిజన్లో రూ.97.9 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పత్తిపాడు ఎమ్మెల్యే



**గుంటూరు అక్టోబర్ :13 (మనం న్యూస్ ప్రతినిధి )**ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని,48 వ డివిజన్లోని సరస్వతి నగర్ కాలనీలో మరియు మదర్ థెరిస్సా కాలనీలో రూ.97.9 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు. ఈ సందర్భంగా తెలుగుప్రజల ఆత్మ గౌరవ ప్రతీక అన్న నందమూరి తారక రామారావు,విగ్రహానికి పూలమాలవేసి ఘన అర్పించిన ఎమ్మెల్యే రామాంజనేయులు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ పరిశీలకు రాలు ఆచంట సునీత,రాష్ట్ర రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు,డివిజన్ పార్టీ అధ్యక్షులు చెరుకూరి నాగరాజు ,కూటమి నాయకులు,అభిమానులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొర్నెపాడులో పర్యటించిన జిల్లా కలెక్టర్

**▶▶ బయోచార్ తయారు చేసే వివిధ రకాల పద్ధతుల పరిశీలన**

**గుంటూరు, అక్టోబర్ 13 : (మనం న్యూస్ ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ మంగళవారం వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడు గ్రామంలో పర్యటించారు.గ్రామంలో ఉన్న రైతు నేస్తం ఫౌండేషన్ ని సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా తరగతులు, ప్రకృతి వ్యవసాయంలో ఫైవ్ లేయర్ మోడల్ విధానాలు, అచ్చట ఉన్న దేశీయ గోజాతులు - ఒంగోలు, కాంక్రేజ్ , పుంగనూరు,సాహివాల్ ,గిర్ ఆవుల గురించి అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ ఎరువులు,ఘన జీవామృతం తయారీ విధానం, కాషాయాలు,జీవామృతం తయారీ విధానం, సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా గొర్రెలు, మేకల పెంపకం,కోళ్ల పెంపకం గురించి అవగాహన చేసుకోవడం, ఆవుల గో మూత్రం, పేడతో వివిధ రకాలైన బై ప్రోడకట్స్ - ప్రమిదలు, ధూప్ స్టిక్స్, పిడకలు, వినాయక ప్రతిమల తయారీ పై ఆరా తీశారు. మహిళలు తమ ప్రాంతంలో వ్యవసాయాధారిత పరిశ్రమలను స్థాపించుటకు తద్వారా ఆర్థికంగా అభివృద్ధి కావడానికి అవకాశాలపై రెండు రోజుల నుండి రైతు నేస్తం ఫౌండేషన్ లో శిక్షణ పొందుతున్న స్వయం సహాయక సంఘాలఆధ్వర్యంలో వచ్చిన మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. రైతు నేస్తంలో జరుగుతున్న ఫుడ్ ప్రాసెసింగ్ యంత్రాలను పరిశీలించారు. టమాటా సాస్ తయారీ విధానం, అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ విధానం, వేరుశెనగ విత్తనాలు వేరు చేసే యంత్రం, వెన్న తీసే యంత్రం, బూందిలో నుండి ఆయిల్ వేరు చేసే యంత్రం, ఎద్దుల గానుగ నూనె తయారీ,పిండి వంటల తయారీ మెషిన్, మిల్లెట్స్ బిస్కట్స్ తయారీ మెషిన్, గరం మసాలా తయారీ మెషిన్, వెజిటబుల్ కట్టర్ మెషిన్, పాకింగ్ మెషిన్, వాక్యూమ్ పాకింగ్ మెషిన్, మోడల్ ఆర్గానిక్ స్టోర్, బయో రీసెర్చ్ సెంటర్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు స్థాయిలో బయోచార్ తయారు చేసే వివిధ రకాల పద్ధతులను తెలుసుకొని,వాటిని రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేసి రైతుల భూముల ఆరోగ్యాన్ని మెరుగు పరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన పెంచాలని, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ పురస్కార గ్రహీత యడ్లపల్లి వెంకటేశ్వర రావుని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎం.పద్మావతి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, ప్రకృతి వ్యవసాయం డి.పి.ఎం రాజకుమారి, నాబార్డ్ డి.డి.ఎం శరత్, ఎల్.డి.ఎం మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## 'మార్పు'వసతి గృహాల పనులను వేగంగా పూర్తి చేయాలి



**గుంటూరు, అక్టోబర్ 13 : (మనం న్యూస్ ప్రతినిధి)** 'మార్పు' కార్యక్రమం క్రింద చేపట్టిన వసతి గృహాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ ఆదేశించారు.మార్పు కార్యక్రమంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్పు కార్యక్రమం క్రింద జిల్లాలో 36 వసతి గృహాలలో మంచి మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో చేపట్టడం జరుగుతోందని వివరించారు. వసతి గృహాలు ప్రవేశాలు, వంట గదిలో విధిగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తాడికొండ, రాజా గార్డెన్ లో వెంటనే బిసి వసతి గృహం, గురుకులం లలో పనులు తక్షణం ప్రారంభించాలని ఆదేశించారు. రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేయాలని,వాటి రూపు రేఖలు మారాలని అన్నారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించుటమే లక్ష్యమని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా సాంఘిక సంక్షేమ,గిరిజన సంక్షేమ,సాధికారత అధికారి డి.దుర్గాబాయి,జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి,జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు ఎన్.వెంకటరవణప్ప, రహదారులు భవనాలు శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ సి.విశ్వనాథరెడ్డి, ఎపిఇడబ్ల్యుఐసి కార్యనిర్వాహక ఇంజనీర్ అనిల్, హార్ట్ ఫుల్ నెస్ ఫౌండేషన్ డి.పి.ఎం హారిక పాల్గొన్నారు.

## ములకలూరులో ఘనంగా ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన

**▶▶ రూ.13.70 కోట్లతో 18 ఎకరాల్లో నిర్మాణం..**

**▶▶ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు**

**▶▶ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



**నరసరావుపేట, అక్టోబర్ 13 (మనం న్యూస్ ప్రతినిధి):** నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని ములకలూరు గ్రామంలో పారిశ్రామిక ప్రగతికి సరికొత్త బాటలు పడ్డాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పన, పారిశ్రామికాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతోందని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.స్థానికంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించే లక్ష్యంతో సుమారు 18 ఎకరాల విస్తీర్ణంలో,రూ.13.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న. ఎం ఎస్ ఎం ఈ పారిశ్రామిక పార్కుకు మంగళవారం ఉదయం ఆయన వేదమంత్రోచ్ఛారణల నడుమ ఘనంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ సహకారంతో నరసరావుపేట నియోజకవర్గంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. చదువుకున్న స్థానిక యువత కేవలం ఉద్యోగార్థులుగానే కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని విధాలా రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని స్పష్టం చేశారు. ఈ (ఎం ఎస్ ఎం ఈ) పార్కులో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అంతర్గత రహదారులు,నిరంతర విద్యుత్,తాగునీరు,డ్రైనేజీ, బైపాస్ కనెక్టివిటీ వంటి మౌలిక వసతులను అత్యున్నత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని ఏపీఐఐసీ ఉన్నతాధికారులు తెలిపారు. స్థానిక వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, ఇంజనీరింగ్, చిన్న తరహా తయారీ యూనిట్లకు ఈ పార్కు ప్రధాన కేంద్రంగా మారనుందని చెప్పారు.ఈ శంకుస్థాపన మహోత్సవంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ల,రెవెన్యూ అధికారులు,స్థానిక కూటమి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పారిశ్రామికవేత్తలు, కార్యకర్తలు మరియు ములకలూరు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల ప్రసాంతంగా నిర్వహించుటకు పోలీస్,రెవెన్యూ, జోనల్, పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయ బృందాలను ఏర్పాటు



**గుంటూరు అక్టోబర్ :13 (మనం న్యూస్ ప్రతినిధి)** నగరపాలక సంస్థ పరిధిలో స్థానిక సంస్థలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, అందుకు పోలీస్,రెవెన్యూ, జోనల్, పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయ బృందాలను ఏర్పాటు చేస్తున్నామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఐ.కిషోర్ తెలిపారు. నగర కమిషనర్, అడిషనల్ ఎలక్షన్ అథారిటీ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు మంగళవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల నోటిఫికేషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల నిర్వహణలోకి విధులు కేటాయించబడిన వారు ఉండాలన్నారు.ఎన్నికల్లో ప్రతి విధి ఎంతో కీలకమని, సదా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. తొలుత జోనల్ అధికారుల వారీగా పోలింగ్ కేంద్రాలపై సమగ్ర అవగాహనకు రావాలని, వాటిలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక కెంద్రాలను గుర్తించి,వాటిలో గతంలో జరిగిన ఎన్నికల సరళి వివరాలు తీసుకోవాలని సూచించారు.అలాగే పోలీస్ అధికారులు కూడా పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన బందోబస్త్ పై పర్యవేక్షణ చేయాలన్నారు. జోనల్ అధికారులు తమ పరిధిలోని కేంద్రాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు.క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఎదురైనా లేదా గుర్తించినా తక్షణం తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు జి.సాంబశివరావు, బి.శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాస్,డిసిపి సూరజ్ కుమార్,జోనల్ అధికారులు, వివిధ పోలీస్ స్టేషన్ ల ఎస్హెచ్ఓలు,టిపిబిఓలు పాల్గొన్నారు.

## ఎరువుల సరఫరాలో సమస్యలు ఉండరాదు



**గుంటూరు, అక్టోబర్ 13 : (మనం న్యూస్ ప్రతినిధి)** ఎరువుల సరఫరాలో సమస్యలు ఉండరాదని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాథమిక రంగాలపై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. యూరియా,ఎరువుల సరఫరా,డిమాండ్ అంచనాలు వేసి అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా లోపం ఉండరాదన్నారు.ఎయిమ్స్ యాప్ ద్వారా పంపిణీ జరగాలన్నారు.రైతుల ఇ - కేవైసి త్వరగా చేయించాలన్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగు పరచుకోవాల్సి ఉందని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రాథమిక రంగాల శాఖలు పనిచేయాలని స్పష్టం చేశారు. రైతులకు సకాలంలో సూచనలు,సలహాలు అందించాలని తద్వారా పంటలు, పశువుల పోషణ సక్రమంగా జరిగి ఆర్థికంగా బలోపేతం కావడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆవులు, గేదెల పెంపకం వలన పాల ఉత్పత్తికి దోహదం చేయవచ్చని,కోళ్ళు, మేకల పెంపకం కూడా ఆర్థిక అభ్యున్నతికి అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న లక్ష్యాలను చేయడంలో అశ్రద్ధ చేయరాదని అన్నారు.ప్రకృతి వ్యవసాయం దిశగా ఎక్కువ మంది రైతులు మార్పు చెందుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి మాట్లాడుతూ ఇ - పంట 97 శాతం పూర్తి అయిందన్నారు.లక్ష్యం మేరకు పూర్తి చేస్తామని చెప్పారు. సిబ్బంది కరువు లెక్కల సేకరణలో కొంత మేర నిమగ్నం కావడం వలన కొంత జాప్యం జరిగిందన్నారు.సి.సి.ఆర్సి బీమా శత శాతం చేశామన్నారు.మూడు డ్రోన్ లు ఎస్.సి లబ్ధిదారులకు రావలసి ఉందన్నారు.మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ టి. నరసింహా రెడ్డి మాట్లాడుతూ యూరియా,ఎరువుల కొరత లేదన్నారు.ప్రకృతి వ్యవసాయం డి.పి.ఎం రాజ కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం క్రింద 49,620 ఎకరాలలో 44,029 మంది రైతులు చేయుటకు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని వివరించారు.ఈ సమావేశంలో ఉద్యాన శాఖ ఉప సంచాలకులు మరియు ఎ.పిఎం.ఐ.పి పి.డి ఎల్. వజ్రశ్రీ, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ,వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు పి.సత్యనారాయణ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ చొరవతో ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు,మరొకరికి టిఫిన్ బండి అందజేత



**తాడేపల్లి, అక్టోబర్ 13, మనం న్యూస్:** పేద,మధ్యతరగతి కుటుంబాలకు వైద్య పరమైన ఇబ్బందుల్లో అండగా నిలవడంతో పాటు చిరు వ్యాపారులను ప్రోత్స హించడమే ప్రభుత్వ లక్ష్య మని ప్రాతూరు గ్రామ టీడీపీ అధ్యక్షులు అరవపల్లి శ్రీని వాస్ అన్నారు. రాష్ట్రఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన ఇద్దరు బాధితులకు ఆర్థిక సాయం చెక్కులను, మరో లబ్ధి దారుడికి టిఫిన్ బండిని అరవపల్లి శ్రీనివాస్ మంగళవారం అందజేశారు. ప్రాతూరు గ్రామానికి చెందిన మేరుగ దిబ్బమ్మకు రూ.54,067/- కొలను కొండకు చెందిన దావీదుకు రూ.20,524/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. అదేవిధంగా బండ్ల నాగరాజు అనే లబ్ధిదారుడికి జీవనోపాధి కోసం టిఫిన్ బండిని అందజేశారు. అనారోగ్యం తో బాధపడుతున్న తమకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేయడంతో పాటు,చిరు వ్యాపారం చేసుకునేందుకు టిఫిన్ బండి అందించడం లో చొరవ చూపిన మంత్రి నారా లోకేష్కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అరవపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా అండగా నిలుస్తోందన్నారు. అలాగే చిరు వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకు నేందుకు సహకరిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చొక్కా మోహన్ రావు, చొక్కా కిరణ్,రాచర్ల బాలాజీ, పాటిబండ్ల రాము, కళ్యాణం చంద్ర శేఖర్, ప్రాతూరు మరియమ్మ, ప్రాతూరు మరియదాసు, కళ్యాణం సీతారాము, బట్టు మధుబండ్ల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి పట్టణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



- **రూ.15 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం**
- **ముమ్మిడి సత్యనారాయణ**

**తాడేపల్లి, అక్టోబర్ 13, మనం న్యూస్:** మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగు తున్నాయని టీడీపీ మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం తాడేపల్లి పట్టణంలోని నవోదయ కాలనీలో రూ.9 లక్షలతో అభివృద్ధి చేసిన పార్కును ప్రారంభించడంతో పాటు, మహానాడు ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతు న్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ.. నారా లోకేష్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమాం తరంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే నంబర్వన్గా తీర్చిది ద్దాలన్నది నారా లోకేష్ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో జరిగిన అభివృద్ధికి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను ప్రజలకు వివరించా ల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.కృష్ణా నది నీటిని ప్రతి ఇంటికీ అందించడం, అండర్గ్రౌండ్ డ్రైనేజీ, గ్యాస్ పైప్లైన్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో సుమారు రూ.2,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసా. గుతున్నాయని తెలిపారు. పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జీలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. వైసీపీ నాయకులు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను 2029 ఎన్నికల నాటికి నెరవేర్చడంతో పాటు, చెప్పని పనులను కూడా చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాడేపల్లి పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

### ప్రజల కోరిక మేరకు రోడ్లు పార్కు అభివృద్ధి

టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ.. మహానాడు ప్రాంతంలో 13, 14వ అడ్డరోడ్ల నిర్మాణం చేపట్టాలని స్థానికులు చాలాకాలంగా కోరుతున్నారని తెలిపారు. ప్రజల విజ్ఞప్తి మేరకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. అలాగే 10వ వార్డులోని డోలాస్ నగర్లో కల్వర్టు నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. నవోదయ కాలనీలో సుమారు 20 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని నారా లోకేష్ చొరవతో సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.9 లక్షలతో పార్కుగా అభివృద్ధి చేసి ప్రారంభించినట్లు వల్లభనేని వెంకట్రావు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నా యని పేర్కొన్నారు.కృష్ణా నది సమీప ప్రాంతాల రిటైనింగ్ వాల్ అభివృద్ధికి సంబంధించి రూ.293 కోట్ల నిధులు మంజూర య్యాయని, పనులు వేగంగా కొనసాగుతు న్నాయని చెప్పారు. తాడేపల్లి పట్టణంలో శ్మశానవాటికకు స్థలం కేటాయింపు అంశాన్ని వల్లభనేని వెంకట్రావు ప్రస్తావించారు. స్థానిక ప్రజలకు శ్మశానవాటిక లేక ఇబ్బందులు ఎదురవు తున్న నేపథ్యంలో, బోట్ యార్డ్ ప్రాంతంలో 2 ఎకరాల 79 సెంట్ల ప్రభుత్వ భూమిని కలెక్టర్ కేటాయించినట్లు తెలిపారు. ఆ స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించిన సమయంలో వైసీపీ నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై అంబటి రాంబాబు ప్రెస్మీట్ నిర్వహించడాన్ని ప్రస్తావిస్తూ, శ్మశానవాటిక అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని వల్లభనేని వెంకట్రావు అన్నారు. గతంలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేం దుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు గమనించాలని పేర్కొన్నారు.ఏ ఈ అశోక్ కుమార్, అధికారులు, టీడీపీ నాయకులు జంజు మరియదాసు,గుద్దంటి నాగేశ్వరరావు, తాడి బోయిన భాస్కర్,వీర దాసు సుధాకర్, గుద్దంటి చిన్ని,సంక్రాంతి అశోక్, దొడ్డిపాటి వెంకటేశ్వరరావు,కేసరి వెంకటరెడ్డి,జట్టి బోయిన వెంకటే శ్వరరావు, సైదా,గోపిదేశి దొనకొండయ్య,కాటం అంజిరెడ్డి, కృష్ణవేణి, విశాల, దర్శి హరి కృష్ణ, షేక్ అమీర్,డి. రవి,ద్వారక చర్ల గురు ప్రసాద్ రెడ్డి, కాకర్ల బాలరాజు, సుధాకర్, ధనలక్ష్మి, చంటి, జె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా

- **ఆత్మకూరు నియోజకవర్గంలో రెండేళ్లలో 1,150 కుటుంబాలకు రూ.10.42 కోట్లకు పైగా ఆర్థిక సహాయం**
- **నేడు మరో 69 కుటుంబాలకు రూ.63.79 లక్షల చెక్కుల పంపిణీ**



**నెల్లూరు, అక్టోబర్ 13,(మనం న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. పేదల ఆరోగ్య భద్రతకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వైద్య ఖర్చుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన బైపాస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత రెండేళ్లలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 1,150 కుటుంబాలకు మొత్తం రూ.10,42,08,879 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. తాజాగా మరో 69 కుటుంబాలకు రూ.63,79,000 విలువైన చెక్కులు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మంజూరై అందుబాటులోకి వచ్చాయని, వాటిని లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వివరించారు. అనారోగ్యంతో కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్న సమయంలో వైద్య ఖర్చులు భరించలేక పేద కుటుంబాలు అప్పులపాలవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందించే ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. అర్హులైన బాధితులకు అవసరమైన సహాయం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం అందక ఏ కుటుంబమూ ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన వైద్య చికిత్స పొందాలని లబ్ధిదారులకు సూచించారు.

# ప్రజల దశాబ్దాల కల సాకారమైంది

**ఆత్మకూరు, అక్టోబర్ 13,(మనం న్యూస్):** రహదారుల బలోపేతంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఎన్హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ.8.91 కోట్లతో అభివృద్ధి చేసిన నాలుగు లేన్ల రహదారిని మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్గా ప్రారంభించారు.మంగళవారం ఉదయం ఆత్మకూరు అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నం సాకారం కావడం సంతోషంగా ఉందన్నారు. మొత్తం 2.2 కిలోమీటర్ల మేర రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడంతో పాటు, ఆధునిక హంగులతో తీర్చిదిద్దే పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.6.31 కోట్లతో రహదారి విస్తరణ పనులు చేపట్టామని, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిధులతో మరో రూ.2.60 కోట్లతో సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు, సుందరీకరణ తదితర పనులు చేపట్టినట్లు వివరించారు.ఆత్మకూరు ప్రజలు జాతీయ రహదారిని చేరుకునేందుకు గతంలో ఇరుకైన రహదారి, గుంతల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ముఖ్యంగా స్థానికులు, విద్యార్థులు, రైతులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ రహదారిని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రహదారి సమీపంలోని ఆలయంలో కొలువైన 50 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారికి 'వాయుపుత్ర మార్గ్'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు.

### దశాబ్దాల కల సాకారం: మంత్రి ఆనం



ఆత్మకూరు ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బైపాస్ రహదారిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. 2012-13లో సింగిల్ లేన్ రహదారిగా ప్రారంభమైన పనులు గతంలో పూర్తికాలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కోరిన తొలి అభ్యర్థనల్లో ఈ రహదారి విస్తరణ ఒకటని పేర్కొన్నారు.

# పామర్రులో స్వచ్ఛతపై ప్రత్యేక డ్రైవ్

- బీన్ బ్యాగ్' వినియోగంపై ప్రజలకు క్షేత్రస్థాయి అవగాహన!
- ముందుకు కదిలిన పంచాయతీ, సచివాలయ సిబ్బంది మరియు ఎమ్మెస్కే ల బృందం.
- చెత్త సేకరణ విధానంలో మార్పులే లక్ష్యంగా ఇంటింటికీ వెళ్లి చైతన్య పరిచిన వైనం.



**పామర్రు, అక్టోబర్ 13 (మనం న్యూస్ ):** గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం మరియు పారదర్శక చెత్త సేకరణే లక్ష్యంగా పామర్రు గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు . చెత్త సేకరణ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ప్రవేశపెట్టిన బీన్ బ్యాగ్ విధానంపై స్థానిక ప్రజలకు అధికారులు, సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పామర్రు గ్రామ పంచాయతీ కార్యదర్శి, సచివాలయ కార్యదర్శి, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ లు , మరియు మహిళా సంరక్షణ కార్యదర్శులు సమూహంగా ఏర్పడి పురవీధుల్లో పర్యటించారు. ఇళ్ల వద్ద తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు, బీన్ బ్యాగ్లను ఏ విధంగా సమర్థవంతంగా వినియోగించాలో ప్రజలకు ప్రాక్టికల్గా వివరించారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇతర సిబ్బంది మరియు స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

# విజయవాడ మేయర్ పీఠం అన్‌రిజర్వ్డ్

- కూటమి అభ్యర్థిగా వంగవీటి రాధా సతీమణి..??
- జీవో 252 తో మారిన బెజవాడ రాజకీయ సమీకరణాలు!
- డైరెక్ట్ ఎన్నికల్లో పీఠం ఎవరిది? వైసీపీకి గట్టి సవాల్!

**పామర్రు, అక్టోబర్ 13( మనం న్యూస్ ):** ఏపీ మున్సిపల్ రిజర్వేషన్ల జీవో 252 విడుదలతో బెజవాడ రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. విజయవాడ కార్పొరేషన్ పీఠం మహిళా కోటాకు వెళ్తుందనే ప్రచారానికి భిన్నంగా ప్రభుత్వం దీనిని 'అన్రిజర్వ్డ్ (జనరల్) కేటగిరీ కింద కేటాయించడంతో పొలిటికల్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేకెత్తుతోంది.

## కూటమి మాస్టర్ ప్లాన్: వంగవీటి కుటుంబం రంగంలోకి?

పోటీ జనరల్ గా మారడంతో కూటమి తరపున బలమైన అభ్యర్థిని దించేందుకు టీడీపీ-జనసేన అగ్రనాయకత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే, బెజవాడ రాజకీయాల్లో తిరుగులేని క్రెడిబిలిటీ ఉన్న వంగవీటి రాధా గారి సతీమణిని కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దించవచ్చనే టాక్ బలంగా వినిపిస్తోంది. ఈమెను దించడం ద్వారా కాపు సామాజిక వర్గ సమీకరణాలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు కూడా కూటమికి ఏకపక్షంగా లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## వైసీపీకి గండం తప్పదా?

ఈసారి మేయర్ ఎన్నికను నేరుగా ప్రజలే ఓటు వేసి ఎన్నుకునే 'డైరెక్ట్ ఎలక్షన్' విధానం అమల్లోకి రావడంతో, గత ఎన్నికల నాటి పీఠాన్ని నిలబెట్టుకోవడం ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీకి అగ్నిపరీక్షగా మారనుంది. కూటమి క్లీన్ స్వీప్ పవనాలు బెజవాడలో బలంగా వీస్తుండటంతో, వైసీపీకి ఈసారి ఓటమి ముప్పు పొంచి ఉందనే విశ్లేషణలు వస్తున్నాయి.



# నాటి డీపీఓ .. నేటి జెడ్పీ సీఈఓ

**స్థానిక పోరులో డాక్టర్ అరుణ అరుదైన రికార్డు!**

**ఆనాడు కలెక్టర్ ఇంతియాజ్ సమక్షంలో..**

**నేడు కలెక్టర్ డి.కె. బాలాజీ తో కలిసి రిజర్వేషన్ల సమరం!**

**హోదా మారినా.. నిబద్ధత మారని జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి అరుణ విజయ ప్రస్థానం**

**మచిలీపట్నం, అక్టోబర్ 13(మనం ప్రత్యేక ప్రతినిధి ):** ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల ఎన్నికల నగాపొలిటికల్ శంఖారావం మోగిన ప్రతిసారీ.. కృష్ణా జిల్లా పాలనా యంత్రాంగంలో ఒక సమర్థవంతమైన అధికారిణి పేరు బలంగా వినిపిస్తుంది. ఆమే.. ప్రస్తుత కృష్ణా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (జడ్పీ సీఈఓ ) డాక్టర్ అరుణ . స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో, ముఖ్యంగా అత్యంత సంక్లిష్టమైన రిజర్వేషన్ల జాబితా ఖరారు ప్రక్రియలో ఆమెకు ఉన్న అనుభవం, పట్టు జిల్లాలోనే అరుదైన రికార్డును సృష్టించింది.

**తిరిగిన కాలచక్రం.. నాటి జ్ఞాపకాలు:**

గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలోకృష్ణా జిల్లా నాటి కలెక్టర్ మహమ్మద్ ఇంతియాజ్ సమక్షంలో డాక్టర్ అరుణ జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో ) హోదాలో రిజర్వేషన్ల జాబితాను అత్యంత పారదర్శకంగా, ఎక్కడా చిన్న పొరపాటుకు తావులేకుండా విడుదల చేసి రికార్డు సృష్టించారు. నాటి ఆ చారిత్రాత్మక క్షణాల ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో నెటిజన్లను, ప్రెస్ వర్గాలను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

**నేడు అత్యున్నత స్థానంలో ఉండి అదే బాధ్యత!**

కాలం మారింది.. కానీ ఆమె పారదర్శక పాలనా శైలి మారలేదు. ఆనాడు డీపీఓగా క్షేత్రస్థాయిలో ఆ ఎన్నికల చక్రం తిప్పిన



అరుణ గారే.. నేడు అదే కృష్ణా జిల్లాకు ముఖ్య కార్యనిర్వహణాధికారి (జడ్పీ సీఈఓ ) హోదాలో ప్రస్తుత గౌరవనీయులైన కలెక్టర్ డి.కె. బాలాజీ తో కలిసి మళ్లీ అదే స్థానిక సంస్థల రిజర్వేషన్ల తుది జాబితాను యుద్ధప్రాతిపదికన విడుదల చేయడానికి సిద్ధమయ్యారు.ఒకే జిల్లాలో ఒకప్పుడు డీపీఓ స్థాయి నుండి నేడు జెడ్పీ సీఈఓ స్థాయికి ఎదిగి, రెండు విభిన్న కాలాల్లో అత్యంత కీలకమైన ఎన్నికల బాధ్యతలను విజయవంతంగా భుజాన వేసుకున్న అరుణ లీడర్షిప్ నిజంగా అభినందనీయం. పారదర్శకతకు మారుపేరుగా నిలిచిన ఆమె సారథ్యంలో ఈసారి కూడా స్థానిక ఎన్నికల ప్రక్రియ అత్యంత విజయవంతంగా సాగుతుందని జిల్లా ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఈసారి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నేరుగా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ పీఠం సాధించటం ఖాయమేనా

- రాష్ట్రంలో జగ్గయ్యపేటలో అధికారం, కూటమి సహకారంతో విజయం ఖాయ మంటూ తెలుగుదేశంలో ధీమా

**జగ్గయ్యపేట అక్టోబర్ 13 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మున్సిపాలిటీకి జరిగిన 6 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఏనాడు ప్రత్యక్షంగా మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోలేకపోయింది. ఈసారి రాష్ట్రంలో అధికారం ఉండటం, జగ్గయ్యపేటలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఉండటంతో తొలిసారిగా జగ్గయ్యపేట లో తెలుగుదేశం పార్టీ నేరుగా విజయం సాధించి రికార్డ్ సృష్టిస్తుందని తెలుగుదేశం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. విషయంలోకి వస్తే మున్సిపాలిటీకి జరిగిన 6 ఎన్నికలలో నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు విజయం సాధించాయి. తెలుగుదేశం పార్టీ రెండుసార్లు చైర్మన్ సాధించిన అది చైర్మన్ అభ్యర్థిగా వేరే పార్టీలో గెలిచి తర్వాత అధికార పార్టీలోకి మారటం వల్లే తెలుగుదేశం పార్టీ చైర్మన్ పీఠాన్ని సాధించింది. 1987లో కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ చైర్మన్ గా ప్రస్తుత శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ సోదరుడు శ్రీరామ్ బదరి నారాయణ విజయం సాధించారు. 1995లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి హనుమంతు రత్నకుమారి, 2001లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి కొమ్మవరపు వెంకటనారాయణ, 2006లో జరిగిన ఎన్నికలలో ప్రస్తుత శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ నుంచి శాసనసభ్యునిగా పోటీ చేసి ఎన్నికలలో విజయం సాధించారు. ఆ సమయంలో శ్రీరామ్ రాజగోపాల్ కు స్వయంగా బాబాయ్ అయిన శ్రీరామ్ సుబ్బారావు ఎన్నికలలో పోటీ చేసి మున్సిపల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అప్పుడు తొలిసారిగా తెలుగుదేశం పార్టీ చైర్మన్ పీఠాన్ని అధిరోహించింది. 2014లో జరిగిన ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తన్నీరు నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. పార్టీ ఒప్పందం ప్రకారం రెండున్నర సంవత్సరాలు తన్నీరు నాగేశ్వరరావు, తరువాత ఇంటూరి రాజగోపాల్ (చిన్నా)లు చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు.2021 లో జరిగిన ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఎన్నికై రాష్ట్రాల్లో మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా ఆయన కొందరు కౌన్సిలర్ల తో తెలుగుదేశం పార్టీలో చేరడంతో మరోసారి మున్సిపాలిటీ లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న రెండుసార్లు జరిగిన మున్సిపల్ ఎన్నికలలో జగ్గయ్యపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అప్పట్లో జరిగిన ఎన్నికలలో ప్రస్తుత శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను లు కాంగ్రెస్ పార్టీలో ఉండటం కాంగ్రెస్ పార్టీ విజయానికి కారణంగా చెబుతుంటారు. మాజీ మంత్రి నెట్టెం రఘురాం మూడు సార్లు శాసనసభ్యునిగా, మంత్రిగా పనిచేసిన సమయంలోను జగ్గయ్యపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ హయాంలోనే ఉండటం విశేషం. కాగా మారిన రాజకీయ పరిస్థితులు జనసేన, తెలుగుదేశం , బిజెపి పార్టీల కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో జగ్గయ్యపేటలో ఈసారి నేరుగా మున్సిపాలిటీలో తెలుగుదేశం జెండా ఎగురుతుందని తెలుగుదేశం పార్టీ నుంచి బలంగా వినిపిస్తోంది.



# ఆంధ్ర గడ్డపై...
# దళపతి

## ప్రజల అభిమానానికి కృతజ్ఞతలు




**తెలుగులో ప్రసంగం ప్రారంభించిన తమిళనాడు సీఎం విజయ్**

**విజయవాడ ఉత్సవ్ 2.0కు ప్రత్యేక ఆకర్షణగా ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్**

**2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం ఖాయం: సీఎం చంద్రబాబు**

**దక్షిణాది రాష్ట్రాల మధ్య భాష వేరైనా సంస్కృతి, సంప్రదాయాలు ఒక్కటే: ఎంపీ కేశినేని శివనాథ్**

**విజయవాడ,మనం బ్యూరోచీఫ్:** కృష్ణమ్మ పరవళ్లు తొక్కే పున్నమి ఘాట్ వేదికగా జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకలకు మంగళవారం ప్రత్యేక కళ సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఉత్సవాలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల ప్రతిభతో పున్నమి ఘాట్ సందడిగా మారింది. ముఖ్యమంత్రులు ఇద్దరూ ఒకే వేదికపైకి రావడంతో అభిమానులు, ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్కు విజయవాడ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆయన ప్రసంగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూశారు. తమిళనాడు సీఎం దళపతి విజయ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, విజయవాడ ఉత్సవ్లో పాల్గొనడం, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల మధ్యకు రావడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనకు ఆహ్వానం పలికి, అపారమైన అభిమానాన్ని చూపించిన విజయవాడ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నదుల అనుసంధానంపై చర్చించేందుకు విజయవాడకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విజయవాడ ప్రజలు చూపించిన ఆదరణ, అభిమానానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. థాంక్యూ విజయవాడ.. మీ అభిమానానికి, నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. విజయవాడ ఉత్సవ్కు తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది కాలంలోనే పార్టీని స్థాపించి, ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం విజయ్ సాధించిన విజయమని పేర్కొన్నారు. రాష్ట్రాలు వేరైనా తమ అభిమతం ఒక్కటేనని, ఆంధ్రప్రదేశ్తో పాటు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఏదైనా సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు. కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో పాటు భవిష్యత్తులో గోదావరి, కృష్ణా, పెన్నా, తుంగభద్ర, కావేరి ఐదు నదులను అనుసంధానం చేసే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ మహత్తర లక్ష్య సాధనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ ఉత్సవ్కు దళపతి విజయ్ రావడం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని, శారీరక పరిమితులు ప్రతిభకు అడ్డంకి కావని కళాకారులు ˇమ ప్రదర్శనల ద్వారా నిరూపించారని ప్రశంసించారు. ఉత్సవాల్లో నిర్వహించిన కళా ప్రదర్శనలు అద్భుతంగా ఆకట్టుకున్నాయని, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, నాలెడ్జ్తో పాటు ఆధ్యాత్మికత కూడా సమాజానికి అవసరమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇటువంటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక ఉత్సవాల ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక భావన మరింత పెరుగుతుందని, విజయవాడ ఉత్సవ్తో పాటు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాల్లో భాషలు వేరైనా సాంస్కృతిక మూలాలు, సంప్రదాయాలు ప్రజలను కలిపి ఉంచుతున్నాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ ఉత్సవ్ 2.0కు తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. దార్శనికత కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు నదుల అనుసంధానానికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గోదావరి, కృష్ణా నదుల అనుసంధానంతో పాటు దేశవ్యాప్తంగా నదుల అనుసంధానానికి దిశానిర్దేశం చేస్తున్న నాయకుడిగా చంద్రబాబు నాయుడిని అభివర్ణించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే వేదికపై పాల్గొని విజయవాడ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రులిద్దరికీ కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ ఉత్సవ్ 2.0 ద్వారా నగర సాంస్కృతిక వైభవాన్ని, ఆధ్యాత్మిక విశిష్టతను, కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే ప్రయత్నం కొనసాగుతోందని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమ, వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ వల్లరామయ్య, కార్పొరేషన్ చైర్మన్లు పట్టాభి, తేజస్వి, టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్ధ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సామినేని లక్ష్మీనారాయణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట అక్టోబర్ 13 మనం న్యూస్: జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, మంగోల్లు గ్రామ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు సామినేని లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా పట్టణంలోని తన నివాసంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమల భాను లు లక్ష్మీనారాయణ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పలువురు నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

## గురుదేవులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి జన్మదిన వేడుకలు

జగ్గయ్యపేట అక్టోబర్ 13 మనం న్యూస్: జగ్గయ్యపేట పట్టణం బ్రాహ్మణ బజారులో శ్రీ గాయత్రీ ఆశ్రమం వ్యవస్థాపకులు గురుదేవులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి వారి నివాసంలో జన్మదిన సందర్భంగా శిష్య బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురుదేవులు లక్ష్మీ నరసింహ శాస్త్రి జన్మదిన సందర్భంగా శిష్య బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని గురుపూజోత్సవం నిర్వహించి గురుదేవులకు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు అందించారు. గురుదేవులు జన్మదినము నవరాత్రుల్లో రావడం విశేషమని అదేవిధంగా వారిని కలిసి వారి ఆశీస్సులు తీసుకునేందుకు భక్తులు వారి శిష్యులు రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఈ జన్మ దిన వేడుకలలో పాల్గొన్నారు .అనంతరం చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి అనుగ్రహ భాషణ చేస్తూ విజయదశమి నవరాత్రులు అమ్మవారి విశిష్టతలను గురించి వివరిస్తూ నవరాత్రులలో నవరూపాలలో అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తారని ఒక్కొక్క రూపానికి ఒక్కొక్క విశిష్టత ఉందని అమ్మవారి 9రూపాల విశిష్టతను వివరించారు. నవరాత్రులలో అమ్మవారిని సేవిస్తే సకల కార్యాలు



నెరవేరతాయిని, సకల శుభాలు సమకురుతాయని అన్నారు. అమ్మవారిని సేవించి అమ్మ అనుగ్రహానికి పాత్రులు కావాలని అనుగ్రహభాషణం చేశారు . అనంతరం శిష్యులకు ఆశీస్సులను అందజేశారు.

## జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రేసులో తెలుగుదేశం అభ్యర్థిగా నరేంద్రుల వినీత?

జగ్గయ్యపేట అక్టోబర్ 13 మనం న్యూస్: జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు కుమార్తె నరేంద్రుల వినీత పేరు దాదాపు ఖరారు అవుతుందంటూ పట్టణాల్లో చర్చ సాగుతోంది. నరేంద్రుల వినీత మాజీ మున్సిపల్ చైర్మన్ జగ్గయ్యపేట షరాబు వర్తక సంఘం అధ్యక్షులు శ్రీరామ్ సుబ్బారావు కుమార్తె. శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కు



శ్రీరామ్ సుబ్బారావు స్వయంగా బాబాయ్ అవుతారు. మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ రాజగోపాల్ పనిచేస్తూ తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా జరిగిన ఎన్నికలలో శ్రీరామ్ సుబ్బారావు ఎన్నికై మున్సిపల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలను నిర్వర్తించారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మాజీ మంత్రి కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం కు శ్రీరామ్ సుబ్బారావు అత్యంత సన్నిహితులు, 1995లో తెలుగుదేశం పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థిగా శ్రీరామ్ సుబ్బారావు సతీమణి శ్రీరామ్ సునీత పోటీ చేశారు. శ్రీరామ్ సుబ్బారావు కు పార్టీలు రాజకీయాల కన్నా వ్యక్తిగత స్నేహ సంబంధాలు నలుగురి కలుపుకుపోయే మనస్తత్వం, అన్ని రాజకీయ పార్టీలలోను శ్రీరామ్ సుబ్బారావుకు ప్రత్యేక గుర్తింపుఉంది. ఆయన కుమార్తెగా నరేంద్రుల వినీత తెలుగుదేశం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నిలబడితే జగ్గయ్యపేటలో శ్రీరామ్ సుబ్బారావుకు ఉన్న పలుకుబడి పరిచయాలు సంబంధ బాంధవ్యా లతో , శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ , మాజీ మంత్రి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాముల ఆశీస్సులతో విజయం తేలిక అవుతుందని తెలుగుదేశం అధిష్టానం కూడా ఆలోచిస్తున్నట్లు సమాచారం.

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

గుంటూరు, అక్టోబర్ 13 : (మనం న్యూస్ ప్రతినిధి) ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అధికారులను ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికలపై పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, పురపాలక శాఖ ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరగాలని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు మాత్రమే ప్రతి



అంశాన్ని అమలు చేయాలని అన్నారు.ఇప్పటికే వివిధ స్థానాల రిజర్వేషన్ ప్రక్రియను ప్రకటించడం జరిగిందని వాటిని తూచా తప్పక పాటించాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశాన్ని అతి జాగ్రత్తగా సమన్వయం చేసుకోవాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్,తెనాలి మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు తరచుగా నిర్వహించాలన్న జిల్లా కలెక్టర్



గుంటూరు, అక్టోబర్ 13: (మనం న్యూస్ ప్రతినిధి): జిల్లాలో గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు తరచుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. యం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి పిఎన్డిటి), సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం (ఏ ఆర్ టి) అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్త శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు జిల్లాలో వైద్యశాలలు,స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ మరియు ఆకస్మిక తనిఖీలు మరింత ముమ్మరంగా నిర్వహించాలన్నారు.స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేన న్నారు. చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వైద్యులు,స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.కమిటీ సభ్యులు,ఎన్జివోలు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ సెషన్స్ డిస్టిక్ జడ్జిలు వై. నాగరాజా,వెంకట నాగ శ్రీనివాసరావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యం.పద్మావతి,డి.ఎస్.పి సీతారామయ్య,ఐసిడిఎస్ పిడి ప్రసూన, డెమో సాంబశివారెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ నినో దెబ్బకు పత్తి రైతు కుదేలు

- ఎల్ నినో ప్రభావంతో పత్తి చేలు పెద్దగా ఎదగలేదు
- ఐదు అడుగుల పెరగాల్సిన పత్తి చేలు, రెండు మూడు అడుగులు కూడా పెరగలేదు..
- వర్షాలు లేకపోవడంతో కాయ సైజు ఊరలేదు.

కంచికచర్ల అక్టోబర్ 13(మనం న్యూస్): కంచికచర్ల ,వీరులపాడు మండలంలో గ్రామాలలో పత్తి సాగు చేస్తున్న కౌలు రైతుల అభిప్రాయాలు (ఎకరానికి₹12,000 నుండి ₹17,000 కౌలు చొప్పున) పత్తి పంట సాగు చేశారు. ఎకరానికి సుమారుగా పెట్టుబడి 30 వేల రూపాయలు నుంచి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టామని రైతులు తమ ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. వాతావరణ ప్రభావం - పంట నష్టం: భానుడి తీవ్రత, వర్షాభావ పరిస్థితుల వల్ల పంట తీవ్రంగా దెబ్బతింది. సాధారణంగా ఎకరానికి 9 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో పత్తి చేలు పెద్దగా ఎదగలేదు, పత్తి చేలు ఐదు నుంచి అరు అడుగుళ పైన పెరగాల్సిన పత్తి చేలు 3 అడుగూళ కూడ పేరగలేదు, ఎకరానికి కేవలం పత్తి ఎకరానికి 4 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిందని కనీసం పెట్టిన పెట్టుబడి కూడ రావటం లేదనిరైతులు తమ ఆవేదన వ్యక్తపరుస్తునారు . ధరల్లో వ్యత్యాసం / దళారుల దోపిడీ: ఇఇఐ (భారతీయ పత్తి సంస్థ) మద్దతు ధర ప్రకారం క్వింటాలు పత్తికి క్వింటా దర8,667 ఉండగా, మార్కెట్లో దళారులు మాత్రం రూ.₹5,000 నుండి ₹6,000కే కొనుగోలు చేస్తున్నారు. ఇన్సూరెన్స్ చెల్లింపు: ఎకరానికి₹1,800 చొప్పున 12 ఎకరాలకు పంట ఇన్సూరెన్స్ మరియు ఈ-క్రాప్ నమోదు చేసుకున్నానని రైతులు తెలిపాడు. దిగుబడి తగ్గడం మరియు దళారుల వలన తీవ్ర నష్టాల్లో ఉన్న తమను ప్రభుత్వమే ఇఇఐ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని కంచికచర్ల వీరులపాడు మండల రైతులు కోరుతున్నారు.



## రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూత

కంచికచర్ల అక్టోబర్ 13(మనం న్యూస్); గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుందని నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.డి ఎం ఫ్.2 కోట్ల రూపాయల ( డిస్టిక్ మినరల్ గ్రాంట్ )కింద కీసర నుంచి అమరవరం వెళ్లేనూతన బీటీ రోడ్డుకు మరియుడిస్టిక్ మినరల్ గ్రాంట్, కింద 60 లక్షల రూపాయల తో కునికిన పాడు బీటీ రోడ్డుకు మంగళవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు అభివృద్ధి చెందితే రవాణా సౌకర్యాలు మెరుగుపడితే ప్రజల జీవన విధానం మరింత గా మారతాయి అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అన్నారు. పల్లెల అభివృద్ధికి నిరంతరం కూటమి ప్రభుత్వ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పి ఆర్ ఏ ఈ రవికుమార్ సొసైటీ అధ్యక్షులు మొక్కపాటి నరసింహారావు ఎండి అల్లి పాషా షబ్బీర్ పరిటాల రాము గుడిపూడి శివయ్య బండారుపల్లి చిరంజీవి తేల కోటేశ్వరరావు మాజీ ఎంపీటీ సభ్యులు తెల్ల నరసింహారావు కుక్కల శ్రీనివాసరావు కీసరగ్రామ పార్టీ అధ్యక్షులు మొక్కపాటి వేణు వేల్పుల వెంకటరావు రవీంద్ర ఎర్ర గొర్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# నందిగామ అభివృద్ధికి హెచ్ఏఎం నిధుల పరుగులు..

- ప్రతి వార్డులో ప్రగతి జాడలు!
- రూ.19 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం.
- పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక దృష్టి



**నందిగామ, అక్టోబర్ 13, మనం న్యూస్.** పట్టణంలోని ప్రతి వార్డులో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులను అందించడమే లక్ష్యంగా నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అభివృద్ధి పనులకు ప్రాధాన్యత నిస్తున్నారు. ఇందులో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) నిధులు రూ.19 కోట్లతో చేపడుతున్న వివిధ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నందిగామ పట్టణంలోని 19, 20, 1, 5, 11, 10, 12, 17, 18 వార్డుల్లో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ లోవరాజు మరియు సంబంధిత అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మాటల్లో కాదు.. అభివృద్ధి పనులతో ముందడుగు!పట్టణ ప్రజలకు నిత్యం ఎదురయ్యే రహదారుల సమస్యలను పరిష్కరించి, వార్డులవారీగా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమవుతోంది. హెచ్ఏఎం నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు రాకపోకల్లో మరింత సౌకర్యం కలగనుంది. రహదారుల నాణ్యత, నిర్మాణ పనుల పురోగతి, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అధికారులు తగిన శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు.వార్డుల అభివృద్దే పట్టణ ప్రగతికి పునాది!నందిగామ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను ప్రజలకు ఉపయోగపడే పనుల రూపంలో అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఈ కార్యక్రమం తెలియజేస్తోంది. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ద్వారా పట్టణ ప్రజల చిరకాల అవసరాలకు పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ అభివృద్ధికి మరో కీలక అడుగు.. రూ.3 కోట్లతో నూతన మున్సిపల్ భవన నిర్మాణం!

**హెచ్ఏఎం నిధులతో ఆధునిక మున్సిపల్ భవనానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .**



**నందిగామ, అక్టోబర్ 13, మనం న్యూస్:** నందిగామ పట్టణ అభివృద్ధిలో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) నిధుల నుంచి రూ.3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మున్సిపల్ కార్యాలయ భవనానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడంతో పాటు, మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా నూతన భవనాన్ని నిర్మించనున్నారు. ఆధునిక వసతులతో కూడిన ఈ భవనం అందుబాటులోకి వస్తే మున్సిపల్ పరిపాలన మరింత సౌకర్యవంతంగా సాగేందుకు అవకాశం ఉంటుంది.కూటమి ప్రభుత్వం పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నందిగామ పట్టణ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా మెరుగుపరచడంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోవరాజు మరియు సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ పట్టణంలో 7వ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం..

- రూ.8.60 లక్షల ఎస్సీ గ్రాంట్తో మరమ్మతులు, మొదటి అంతస్తు నిర్మాణం ప్రారంభం.



**నందిగామ,అక్టోబర్ 13,మనం న్యూస్.** నందిగామ పట్టణంలోని 7వ వార్డులో మంగళవారం ఎస్సీ గ్రాంట్ నిధులు రూ.8 లక్షల 60 వేలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ ఫ్లోర్ మరమ్మతులు, మొదటి అంతస్తు నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు, ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గ ప్రజలకు కమ్యూనిటీ హాల్ అందుబాటులో ఉండటం ద్వారా వివిధ సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సౌకర్యం కలగనుంది. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా మంజూరైన నిధులతో పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోవరాజు, సిబ్బంది, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# నందిగామ శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో అన్నపూర్ణా దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**నందిగామ, అక్టోబర్ 12, మనం న్యూస్.:** నందిగామ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు కూడా అత్యంత వైభవంగా కొనసాగాయి. రెండవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూర్ణా దేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకుంటే ఆకలి బాధలు తొలగి, అన్నపానీయాలకు లోటు ఉండదని, సిరి సంపదలు కలుగుతాయని అర్చకులు తెలిపారు. ఉదయం నుండి అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అన్నపూర్ణా అష్టోత్తరం, లలితా సహస్రనామ పారాయణం వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం మహిళా భక్తులచే లలితా పారాయణం, భజన కార్యక్రమాలు జరిగాయి. భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చవట నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# జగన్మాత నామస్మరణతో మారుమోగిన దేవాలయాలు



**నందిగామ,అక్టోబర్ 13,మనం న్యూస్:** నందిగామ పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడవరోజు మంగళవారం జగన్మాత అన్నపూర్ణాదేవిగా గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక శ్యామలాంబా దేవి అమ్మవారు గాయత్రీ దేవి గాను,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి, శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారు శ్రీ అన్నపూర్ణా దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ రామలింగేశ్వర నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలికాపురత్తమ్మ అమ్మవారి ఆలయం, రెవిన్యూ కాలనీలోని అంకమ్మ తల్లి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, రైతు పేట గీతా మందిరం  కనకదుర్గ నగర్ లోని కనకదుర్గాదేవి ఆలయాల్లో జగన్మాత అన్నపూర్ణాదేవిగా ప్రత్యేక అలంకరణలు, విశేష అర్చనలు సామూహిక కుంకుమార్చనలు వేదోక్తంగా జరిగాయి, పట్టణం పలుచోట్ల ఏర్పాటుచేసిన పందిళ్ళలో కనకదుర్గ అమ్మవారి కి ప్రత్యేక అలంకరణలు ఖడ్గమాల శ్రీ చక్ర నవార్ణార్చన,విశేష కుంకుమార్చన పూజలు జరిగాయి. ఆ దేవాలయాల్లో భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పల్లగిరి గట్టు ఎస్సీ శ్మశానవాటిక అభివృద్ధికి రూ.16 లక్షలు

- షెడ్డు, ప్రహరీ గోడ, రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య..



**నందిగామం,అక్టోబర్ 13,మనం న్యూస్.:** నందిగామ పట్టణంలోని పల్లగిరి గట్టు వద్ద ఎస్సీ శ్మశానవాటికలో రూ.16 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో షెడ్డు, ప్రహరీ గోడ, రహదారి నిర్మాణ పనులకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకుస్థాపన చేశారు. కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బందితో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ అభివృద్ధి పనులు చేపట్టారు. షెడ్డు నిర్మాణం, ప్రహరీ గోడ ఏర్పాటు, రహదారి నిర్మాణం పూర్తయితే శ్మశానవాటికకు వచ్చే ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




**నందిగామ,అక్టోబర్ 13,మనం న్యూస్:** నందిగామ మండలం జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని గట్టుమూల వేమూరి ఏసీ  కన్వెన్షన్ హాల్లో అక్టోబర్ 15వ తేదీ గురువారం జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ తొండపు జనార్ధన ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరంలో క్యాన్సర్ వైద్య పరీక్షలు, వెరికోసి వేయిన్స్ పరీక్షలు, గుండె పరీక్షలు కంటి పరీక్షలు, జనరల్ పరీక్షలు బీపీ షుగర్ రక్త పరీక్షల వైద్య సేవలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించనున్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం వైద్య సేవలకు పొందువారు  ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు తీసుకున్న రావాలని జయప్రద ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకుని  చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నందిగామలో పట్టపగలే బంగారపు వ్యాపారిపై దాడి



**నందిగామ,అక్టోబర్ 13,మనం న్యూస్:** నందిగామ మెయిన్ బజార్ ఎమ్.ఎస్ జ్యూయలరీ అధినేత మహంకాళి శ్రీనివాసరావు పై దుండగులు దాడి చేసారు. గొంతు నులిమి బంగారం ఎత్తుకెళ్లిన భార్యాభర్తలు షాపులోనే ఈ సంఘటన జరగటం ఆశ్చర్యకరమైన సంఘటన.భారీ షాక్ కు సదరు బంగారం వ్యాపారి గురైనారు. ఊహించని రీతిలో పట్టపగలే జరిగిన ఈ సంఘటన పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నందిగామ మెయిన్ బజార్ లో జనం తిరుగుతున్న ప్రాంతంలో ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా ఉన్న భవనం కొట్లలో ఈ సంఘటన జరగటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. ప్రస్తుతం షాక్ లో ఉన్న వ్యాపారి దుండగులు ఎవరో... ఏమిటో... బంగారం ఎంత ఎత్తుకెళ్లారో.... చెప్పలేని పరిస్థితి నెలకొని ఉన్నది. సంఘటన స్థలానికి చేరుకొని బంగారు షాపులోని సీసీ ఫుటేజీ పరిశీలిస్తున్న పోలీసులు

## వైభవగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ చక్ర మందిరంలో మహిళలచే కన్యా పూజ

**నందిగామ,అక్టోబర్ 13,మనం న్యూస్:** నందిగామ పట్టణంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ చక్ర మందిరం నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ సందర్భంగా మంగళవారం ఉదయం 11 గంటలకు సామూహికంగా మహిళలచే కన్యా పూజ ఆలయ ప్రధాన అర్చకులు మీనకేతన్ పాండ వేదమంత్రాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించడ మైనది. ఈ కార్యక్రమంలో మారం అమరయ్య, మారం సత్యం, ఎండి చలపాటి విజయ పార్థసారథి, మారం వెంకటేశ్వరరావు, చవట నాగేశ్వరరావు, బుల్లెబ్బాయి మరియు శ్రీ లలితా విష్ణు వాసవి జ్ఞానవాహిని మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.ఈ పూజలో చలపాటి విజయ పార్థసారథి కుమార్తె చలపాటి సురేష్ కుమార్తె మరియు మారం అమరయ్య మనమరాలు పాల్గొన్నారు.



## దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ సత్యమ్మ అమ్మవారు శ్రీ గాయత్రీ దేవిగా దర్శనమిచారు.

వేదమాతా నమోస్తుతే... అన్నపూర్ణాదేవి అర్జింతునమ్మ.. నందిగామ మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు మంగళవారం నందిగామ మండలం అంబరుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారు శ్రీ గాయత్రీ దేవిక భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ ఈవో పీవీకే సీతారావమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ మంచాల మాధవరావు ధర్మకర్తల మండలి సభ్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు నందిగామ సుబ్బారావు శర్మ, బాల కోటేశ్వర శర్మ, రఘునాథ శర్మ అవధాని ల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణ నడుమ అమ్మవారికి విశేష పుష్పార్చనలు, కుంకుమ పూజలు, చండీ సహిత రుద్రహోమాది క్రతువులు వేదక్తంగా జరిగాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో పలు ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.లింగాలపాడు లక్ష్మీ పేరంటాల అమ్మవారి ఆలయం లో లక్ష్మీ పేరంటాలు అమ్మవారు , కూడలి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారు, సంగమేశ్వర స్వామి ఆలయం, గొల్లమూడి శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ అమ్మవారు, వీరభద్ర స్వామి ఆలయంలో భద్రకాళి అమ్మవారు, పల్లగిరి గట్టుపై కనకదుర్గ కనకమహాలక్ష్మి జ్ఞాన సరస్వతి అమ్మవార్ల త్రిశక్తి పీఠంలో త్రిమాతలు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.. ఆయా దేవాలయాల్లో అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు, ఖడ్గమాల శ్రీ చక్రవర్ణార్చన, మూలమంత్ర హోమాది క్రతువులు, విశేష అర్చనలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.



# మాట నిలబెట్టుకునే నాయకత్వం.. ప్రజల ఆకాంక్షలకు అండగా కూటమి ప్రభుత్వం



**▸▸ ఎన్నికల హామీల అమలులో తంగిరాల సౌమ్య గారు మరో ముందడుగు.**

**▸▸ ఆరు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి శ్రీకారం.. కులవృత్తుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబాటు.**

**▸▸ నందిగామలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ.. సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భవనాలు అందించే దిశగా అడుగులు.**

**నందిగామ,అక్టోబర్ 13, మనం న్యూస్:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రాధాన్యత క్రమంలో నెరవేరుస్తూ, నందిగామ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరో కీలక ముందడుగు వేశారు. నందిగామ పట్టణంలో సోమవారం సాయంత్రం కూటమి నాయకులతో కలిసి ఆరు జీ+1 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

### హామీ ఇచ్చాం.. అమలుకు శ్రీకారం చుట్టాం!

వివిధ సామాజిక వర్గాల ప్రజలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సామాజిక కార్యక్రమాలు జరుపుకోవడానికి సొంత వసతి కల్పించాలనే లక్ష్యంతో ఈ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకురావడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యత ఇస్తోందని ఈ కార్యక్రమం స్పష్టం చేస్తోంది.

### ఆరు కమ్యూనిటీ హాళ్లు.. ఆరు సామాజిక వర్గాలకు ప్రయోజనం

నందిగామ పట్టణంలోని డీవీఆర్ కాలనీ పరిధిలోని వివిధ వార్డుల్లో నిర్మించనున్న ఆరు జీ+1 కమ్యూనిటీ హాళ్ల వివరాలు ఇలా ఉన్నాయి.- పాత 19వ వార్డు - అనాసాగరం డీవీఆర్ కాలనీ: కాపు సామాజిక వర్గానికి ఒకటి, విద్యుత్ కార్మికుల కోసం మరొకటి. - 17వ వార్డు - డీవీఆర్ కాలనీ: యానాది (మత్స్యకారులుగా పేర్కొన్న వర్గం) సామాజిక వర్గానికి ఒకటి, రజక సామాజిక వర్గానికి మరొకటి. - 18వ వార్డు: వడ్డెర సామాజిక వర్గానికి ఒకటి, నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి మరొకటి. ఈ భవనాలు ఆయా సామాజిక వర్గాల ప్రజలకు సామూహిక కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడటంతో పాటు, ఐక్యతను పెంపొందించడానికి, సామాజిక అభివృద్ధికి దోహదపడనున్నాయి.

### ప్రజల అవసరాలే ప్రాధాన్యం.. అభివృద్ధే లక్ష్యం!

నందిగామ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనతో పాటు, వివిధ సామాజిక వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తంగిరాల సౌమ్య ముందుకు సాగుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, వారి అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం కూటమి ప్రభుత్వ పాలనలో ప్రధాన లక్ష్యమని ఈ కార్యక్రమం చాటిచెబుతోంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు లోవరాజు,సంబంధిత అధికారులు మరియు కూటమినేతలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

